తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

19 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 321

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad, Circulated: Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, sangareddy, Warangal, Kurnool, Kadapa, Amaravathi, Krishna

## బిఆర్ఎస్ తో టచ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు



- అయినా కాంగ్రెస్‌ను పడగొట్టే ఉద్దేశ్యం లేదు
- మేం ఊరుకున్నా..రేపు మోడీ ఊరుకుంటాడా
- మమ్ములనే ఆగంపట్టించే ప్రయత్నం చేశారు
- కక్షతోనే కవితపై లిక్కర్ కేసు పెట్టారు
- బిఆర్ఎస్ ఖచ్చితంగా 11 సీట్లు గెలవబోతోంది
- 22నుంచి బస్సు యాత్రలు చేపడతాం
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్ సంచలన వ్యాఖ్యలు

తరంగాలు-హైదరాబాద్,

తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అసవరం తమకు లేదన్నారు. కానీ మోదీ ఈ ప్రభుత్వాన్ని పడగొట్టకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. -మిగతా 2 లో

## ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ల దాఖలు



- బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి లెక్కలు చూపాలి
- తాజాగా రెండు ఫోటోలను ఫారమ్‌కు జతచేయాలి
- ఎన్నికల అధికారి వికాస్ రాజు కీలక సూచనలు

తరంగాలు-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లో కూడా అందించొచ్చని సీఈసీ వికాస్ రాజ్ చెప్పారు . నామినేషన్ పత్రాల్లో తప్పనిసరిగా తాజా ఫోటోలు పెట్టాలని తెలిపారు. లేదంటే నామినేషన్ పత్రాలను తిరస్కరిస్తామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్ లు జాగ్రత్తగా నింపాలని తెలిపారు. ఫా-ఏ, ఫాం-బీపై ఒరిజినల్ సంతకాలు ఉండాలని చెప్పారు. నామినేషన్ పేపర్లు దాఖలు సమయంలో ఒకసారి ఆర్వో ఆఫీస్ కు ఎంటరైతే బయటకు వెళ్ళడానికి వీలు లేదన్నారు వికాస్ రాజ్. నామినేషన్ పత్రాలు, -మిగతా 2 లో



## మీపేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారు.

మంత్రి సీతక్కకు సిర్పూర్ ఎమ్మెల్యే లేఖ

తరంగాలు-హైదరాబాద్,

మంత్రి సీతక్కకు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బహిరంగ లేఖ రాశారు. మంత్రి సీతక్క పేరు చెప్పి అక్రమ వసూళ్ళకు కాంగ్రెస్ నాయకులు పాలడుతున్నారని ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ లో చేరిన కోనప్ప, ఆయన అల్లుడు కలసి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. సిర్పూరు నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు అధికార పార్టీ పేరుతో పాటు తమరి పేరును వాడుకుంటూ నియోజకవర్గంలో ఆశ్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక్రమ చంచాలకు మారుపేరుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే కీ.. కోనేరు కోనప్ప ఇటీవలే కాంగ్రెస్ -మిగతా 2 లో

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయం

కేరళలో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి



తరంగాలు-వాయనాడ్,

రాసిపెట్టుకోండి.. జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారు..తెలివైన వారన్నారు. కేరళ ప్రజల శ్రమ వల్ల దుబాయ్ లాంటి దేశాలు అభివృద్ధి చెందాయి.. కానీ కేరళ అభివృద్ధి కాలేదన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబ సభ్యులు అవినీతిలో మునిగిపోయారన్నారు. బంగారం స్మగ్లింగ్ లో సీఎం విజయన్ కుటుంబ సభ్యుల పాత్ర ఉండటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. సీఎం విజయన్ పై ఈడీ, ఆదాయపన్ను కేసులున్నా.. ఆయనపై మోడీ -మిగతా 2 లో

## ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

- ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దు
- ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ -స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలి
- ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



తరంగాలు-న్యూఢిల్లీ,

దేశ వ్యాప్తంగా తొలి దశ ఎన్నికల పోలింగ్ ప్రారంభం అవుతున్న వేళ దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలని, దీనిలో ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దని -మిగతా 2 లో



## బిజెపికి రాష్ట్రంలో తిరుగులేదు

- 12 ఎంపి స్థానాలు గెల్చుకుంటున్నాం
- మల్కాజిగిలో ఈటెల భారీ మెజార్టీతో గెలుపు
- సికింద్రాబాద్‌లో నా గెలుపును ఎవరూ ఆపలేరు
- ఈటెల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్

ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో భాజపా విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో 12కు పైగా స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామన్నారు. ఐకమత్యంతో పనిచేయాలని కార్యకర్తలు, నేతలకు పిలుపునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం -మిగతా 2 లో

## వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



తరంగాలు-భద్రాచలం,

భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవమిరోజు జగదాభిరాముని కల్యాణం, ఆ మర్నాడు దశమిరోజున శ్రీరామ పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీ. ఆలయ ప్రాంగణంలోని మిథిలా మండపంలో శ్రీరామ పట్టాభిషేకానికి సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు చేశారు. పట్టాభిషేక మహోత్సవం శ్రీరామునికి మాత్రమే జరిపిస్తారు. ఆ తర్వాత ఆయన మూల విరాట్ కు ప్రత్యాక పూజలు నిర్వహిస్తారు. శ్రీరాముడు అరణ్యవాసం నుంచి తిరిగిరాగానే, కైకేయి పుత్రుడైన భరతుడు, రాముడిని -మిగతా 2 లో



## కడియం కావ్య స్థానికురాలే

- -కొత్త మంది నాయకులు అవాస్తవాలు పలుకుతున్నారు
- -అధికారాన్ని అడ్డు పెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డాడు
- -రాజకీయాల్లోకి సేవాభావంతో రావాలి వ్యాపారం చేసేందుకు కాదు
- -కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు

తరంగాలు-హైదరాబాద్,

హనుమకొండ జిల్లాలోని డి కన్వెన్షన్ హల్ లో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్లమెంట్ సన్నాహాకా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, -మిగతా 2 లో

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

(మొదటి తరువాయి)

చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రధాని మోడీతో కేరళ సీఎం విజయన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, జార?ండ్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కేంద్రంతో నిధుల కోసం పోరాడుతున్నాయన్నారు. కేరళ సీఎం విజయన్ మాత్రం కేంద్రంతో ఎలాంటి పోరాటం చేయడం లేదన్నారు. పైకి సీపీఎం ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్ కమ్యూనిస్టు కాదు.. కమ్యూనలిస్టు అన్నారు. మతతత్వ బీజేపీతో కలిసి విజయన్ పని చేస్తున్నాడని తెలిపారు. వాయనాడ్ లో బీజేపీ అభ్యర్థి సురేంద్రన్ కి కేరళ ముఖ్యమంత్రి విజయన్ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సొంత పార్టీ సీపీఎంతో పాటు కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని అన్నారు. ఈడీ, ఆదాయపన్ను కేసులున్ననని రోజులు సీపీఎం పార్టీ కోసం విజయన్ పనిచేయరన్నారు. మణిపూర్ లో వందలాది మంది క్రిస్టియన్లు బీజేపీ గుండాల చేతిలో చనిపోయారని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్ షా మణిపూర్ లో పర్యటించలేదు.. కాని రాహుల్ గాంధీ అక్కడి బాధితులను కలిశారన్నారు. రాసిపెట్టుకోండి%ా% జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధాని గా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. దేశంలో రెండు పరివార్ ల మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మోడీ పరివార్ లో ఈడీ, ఈవీఎంలు, సీబీఐ, ఇన్కంట్యాక్స్, అదానీ, అంబానీ ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా పరివార్ లో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ , వాయనాడ్ కుటుంబ సభ్యులున్నారని తెలిపారు. ఇందిరా, రాజీవ్ లు దేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారన్నారు. వాయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీ వైపు ఉన్నారు..నేను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. రాహుల్ గాంధీ పై వాయనాడ్ ప్రజల అభిమానాన్ని చూద్దామనే నేను తెలంగాణ నుంచి వచ్చా అని తెలిపారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని మేం రాహుల్ గాంధీని కోరామన్నారు. కానీ.. వాయనాడ్ వైపే ఆయన మొగ్గు చూపారన్నారు. గత ఎన్నికల్లో వాయనాడ్ లో 65 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ సారి 75 శాతం ఓట్లు రావాలన్నారు. మోడీకి వ్యతిరేకంగా మనం పోరాటం చేస్తున్నామన్నారు. వారణాసి వర్సెస్ వయనాడ్ మధ్య ఇప్పుడు పోరాటం జరుగుతోందన్నారు. వయనాడ్ ప్రజలు ఓటు వేయబోయేది కేవలం ఎంపీ అభ్యర్థికి మాత్రమే కాదు దేశానికి కాబోయే ప్రధానికి అన్నారు.

# ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ల దాఖలు

(మొదటి తరువాయి)

అఫిడవిట్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయమని ఆర్వోలను ఆదేశించామని తెలిపారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చెయ్యాలని చెప్పారు. నామినేషన్ వేసే ప్రతి అభ్యర్థి ముందు రోజు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఎన్నికల ఖర్చు అకౌంట్ లో చూపించాలని.. గతంలో ఓపెన్ చేసిన బ్యాంక్ అకౌంట్ ఉపయోగించవద్దని తెలిపారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల దాఖలుకు గడువుంది. ఏప్రిల్ 26 న నామినేషన్ల పరిశీలన, 29 వరకు నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఇచ్చింది ఈసీ. మే 13న ఎన్నికలు జరగనుండగా.. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. 19, 23,24వ తేదీల్లో మంచి ముహూర్తం ఉండటంతో ఆ రోజుల్లో ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే ఛాన్స్ కనిపిస్తున్నాయి. 21వ తేదీన మంచి రోజు ఉన్నా.. ఆదివారం కావడంతో నామినేషన్లకు ఛాన్స్ లేకుండా పోయింది. ఓవరాల్ గా ఈనెల 19వ తేదీన ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు నామినేషన్ల పక్రియ ప్రశాంతంగా ముగిసింది. తొలి రోజు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్లు తీసుకున్నారు అధికారులు. ఒక్కో అభ్యర్థి 2 సెట్లు, 3 సెట్లు వేశారు. లోక్‌సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెట్ ఉప ఎన్నిక నామినేషన్లపై ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ మీడియాకు పలు కీలక విషయాలను వెల్లడించారు. గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం అయ్యాయని.. ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చని తెలిపారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్‌లో అన్ని వివరాలను పూర్తి చేయాలని సూచించారు. ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థి డిపాజిట్ ఫీజు రూ.25 వేలు చెల్లిచాలన్నారు. షెడ్యూల్ తరగతుల వారికి ఫీజులో 15శాతం తగ్గింపు ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఫామ్ సీఈఓ ఆఫీస్, ఆర్వో ఆఫీస్‌లో ఇవ్వాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి రీసెంట్ ఫొటోలు ఇవ్వాలని సూచించారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చేయాలని ఆదేశించారు. గురువారం 48 నామినేషన్లు రాగా... 42 మంది అభ్యర్థులు దాఖలు చేశారని తెలిపారు. ఈవీఎంలు, వీవీప్యాట్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. 19 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఒక నోడల్ అధికారి ఈసీఐ నియమించిందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఎంపీ స్థానాల పరిధిల్లోని 51 అసెంబ్లీ స్థానాల్లో భారీగా నగదు ఖర్చు అయినట్లుగా గుర్తించామని అన్నారు. ఎన్నికల సిబ్బంది పార్లమెంట్ ఎన్నికలపై గట్టి నిఘా ఉంచిందని చెప్పారు. ఎన్నికల విధులకు 204 అంతర్రాష్ట్ర 444 ఫ్లయింగ్ స్క్వాడ్, 160 కేంద్ర సంస్థల బలగాలు.. ఇప్పటికే 60 కంపెనీల బలగాలు తెలంగాణలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతీ జిల్లాలో 16మంది నోడల్ అధికారులు ఉన్నారని...2లక్షల 94వేల మంది పోలింగ్ స్టాప్ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు తమకు పలువురు అభ్యర్థులపై 2వేల ఫిర్యాదులు వచ్చాయని..

# వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

(మొదటి తరువాయి)



సమీపించి తండ్రిమాట నిలబెట్టడంకోసం తృణప్రాయంగా రాజ్యాన్ని విడిచి, నాకు అప్పగించి ఎలా వెళ్లావో.. అలా ఆ రాజ్యాన్ని మళ్లీ నీ పాదాల చెంత పెట్టేస్తున్నాను అన్నాడు. ఆ మాటలకు శ్రీరాముడు సంతోషించి, తిరిగి రాజ్యాన్ని స్వీకరించడానికి అంగీకరిస్తాడు. 14 ఏళ్ల అరణ్యవాసం పూర్తయి అయోధ్యా నగరానికి వచ్చిన తర్వాత తండ్రి దశరథుడు శ్రీరామునికి పట్టాభిషేకం జరిపించాలని నిర్ణయించాడు. చైత్రశుద్ధ దశమి, పుష్యమి నక్షత్రంలో శ్రీరామునికి అంగరంగ వైభవంగా పట్టాభిషేకం జరిపించాడు. దశరథుని మూడవ భార్య కైకేయిని వివాహం చేసుకునేముందు ఆమెకు పుట్టే సంతానానికి పట్టాభిషేకం చేయాలని ఆమె తండ్రి కైకేయరాజు కోరగా దశరథుడు అంగీకరిస్తాడు. కానీ చివరికి పెద్ద భార్య కౌసల్య పుత్రుడైన శ్రీరామునికే పట్టాభిషేకం జరిపిస్తాడు. శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవ వేడుకతో భద్రాచలం పులకించింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య సింహాసనాన్ని అధిష్టించిన రాములవారు భక్తకోటికి నేనున్నానంటూ అభయమిచ్చాడు. కల్యాణమూర్తులు శోభాయాత్రగా మిథిలా ప్రాంగణానికి చేరుకోగానే.. జైశ్రీరామ్ నినాదాలతో ప్రాంగణమంతా మార్మోగింది. గోదావరి నుంచి తీసుకొచ్చిన పుణ్య జలాలను వైదిక పెద్దలు భక్తులపై చల్లి ఆశీస్సులు అందించారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. మహా పట్టాభిషేక మహోత్సవానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్. దక్షిణ అయోధ్య భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మిథిలా మండపానికి చేరుకుని మహాపట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీ సీతారాముల సేవలో తరించడం తన అదృష్టమన్న గవర్నర్.. ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడం, సుఖసంతోషాలతో ఉండేలా చూడటమే రామరాజ్య స్థాపన ఉద్దేశమని చెప్పారు.

# బిజెపికి రాష్ట్రంలో తిరుగులేదు

(మొదటి తరువాయి)

సూచించిందని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలకమని.. అక్కడ పార్టీ అభ్యర్థి వంశ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని.. ఈ విషయంలో తనకు పూర్తి విశ్వాసముందన్నారు. కాంగ్రెస్ ఏం చేసినా తమ గెలుపును ఆపలేదని చెప్పారు. ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీలో భాజపా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈటల తన నివాసం నుంచి పార్టీ ముఖ్యనేతలతో కలిసి ఊరేగింపుగా బయల్దేరారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఈటల రాజేందర్‌తో పాటు మరో నలుగురు నేతలను మాత్రమే లోపలికి అనుమతించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా లోక్‌సభ ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ ఆపలేరని కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజానివేదికలో భాగంగా కార్యకర్తలతో సమావేశం అయ్యారు. లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశర చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తాను పని చేశానని అనిపిస్తేనే ఓటు వేయాలని కోరారు. తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునే పని ఇంతవరకు చేయలేదన్నారు. తాను ఒక్క రోజు కూడా సమయం వృథా చేయకుండా ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఎవరో కూడా తనకు తెలియదన్నారు. తాను పనులు ఇచ్చిన కాంట్రాక్టర్ మొహం కూడా ఇప్పటి వరకు చూడలేదని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేశానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, గత మంత్రులు కూడా తనను అసభ్యంగా ధూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తాను పని చేశానని భావిస్తేనే ఓటేయండి.. పనిచేయలేదు అనుకుంటే ఓటు వేయొద్దన్నారు. తన పార్టీ సహకారం, కార్యకర్తలు, ప్రజల కృషితోనే తాను గెలిచానని అన్నారు. మరోసారి సికింద్రబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. మరోసారి తనను ఆశీర్వదించి సికింద్రాబాద్ ఎంపీగా గెలిపించాలని కిషన్‌రెడ్డి కోరారు.

# బిఆర్ఎస్‌తో టచ్‌లో 20మంది ఎమ్మెల్యేలు

(మొదటి తరువాయి)

బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కు 111 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి నేతలు ప్రయత్నించారన్నారు. తాము దొరక బట్టుకున్నామని అందుకే మోదీ కక్ష కట్టారని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసేందుకు పోలీసుల్ని పంపామని .. అందుకే అమిత్ షా, మోదీ కక్ష కట్టి.. కవితను అరెస్టు చేయించార న్నారు. లిక్కర్ కేసు ఉత్తదేనని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందని జోస్యం చెప్పారు. భవిష్యత్ మనదేనని పార్టీ నేతలకు కేసీఆర్ భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## ఎన్నికల ప్రక్రియ

# పవిత్రంగా ఉండాలి

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి ఆరా తీసింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ పవిత్రంగా ఉండాలని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆశించినది జరగడం లేదని ఎవరూ భయపడవద్దు అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళలో జరిగిన మాక్ పోల్ గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాసర్‌గోడ్‌లో మాక్ ఓటింగ్ జరిగిందని.. అక్కడ నాలుగు ఈవీఎంలను వీవీప్యాట్లతో సరిపోలిస్తే బీజేపీకి అదనంగా ఓట్లు వచ్చాయని తెలిపారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియలో పవిత్రత అవసరం అని.. అనుకున్న విధంగా జరగడం లేదని ఎవరూ ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పారదర్శక ఓటింగ్ నిర్వహణ కోసం ఎలాంటి విధానాలను పాటిస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. దీంతో ఎన్నికల సంఘం తమ ప్రక్రియను న్యాయస్థానానికి వివరించింది

# మీపేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారు..

(మొదటి తరువాయి)

పార్టీలో చేరిన విషయం మీకు తెల్సిందే. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేనల్లుడు రావి శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో వీరద్దరు చేసిన అక్రమాల గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నానని తెలిపారు. ఎందుకంటే కంఫోమ్ పార్టీ అధికారంలో లేని సమయంలో మీరు ఈ నియోజకవర్గానికి వచ్చినపుడు ప్రతిపక్ష హెూళాదాలో మీరు వీరి ఆక్రమాల గురించి స్వయంగా తెలుసన్నారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న కోనేరు కోనప్ప అధికారపార్టీ పేరుతో నియోజకవర్గంలో చేయని నెంబర్ లేదు. అంతేకాకుండా వ్యాపారులను, అధికారులను బెదిరించి ఆశ్రమ వసూళ్లకు కూడా పాల్పడ్డారు. అతని అన్నదాన సత్రం నడువడానికి ఫండ్ పేరిట ఆక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. ఎన్నికలలో ఓటమి అనంతరం అతని నిత్యాన్నదాన సత్రాన్ని మూసివేశారు. ఇతనిదో నెంబర్ దందాలు మళ్లీ యధాతథంగా కొనసాగడానికి అధికారపార్టీ అండదండలు అవసరమని భావించి మళ్లీ కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారనేది బహిరంగ రహస్యమే. ఇది మా నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. ఎప్పుడైతే కాంగ్రెస్ పార్టీలో చేరారో అప్పటి నుండే తన దో నెంబర్ దందాలను కొనసాగించడం, నిత్యాన్నదాన సత్రానికి ఫండ్ వసూలు చేయడం ప్రారంభించాడు. దీనికి అతని మేనల్లుడు, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి రావి శ్రీనివాస్ అన్ని విధాలా సహకరిస్తూ మీ పార్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారు. ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు కూడా వారికి కలిసివచ్చాయి. ఈ ఎన్నికల సందర్భాన్ని, తమరి పేరును వాడుకొని అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నారు. దీనికి ఉదాహరణ కూడా మీ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఒక స్త్రీ వైద్య నిపుణురాలిని బెదిరింపులకు గురి చేసి లోక్ సభ ఎన్నికలకు ఫండ్స్ కావాలని, మంత్రి సీతక్క అడగమని చెప్పాడంటూ మీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆ వైద్యురాలు నా వద్దకు వచ్చి తన ఆవేదన చెప్పుకోవడంతో అది మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదొక్కటే కాదు. ఇలాంటి సంఘటనలు మరెన్నో ఉన్నా నేతల తీరుతో నియోజకవర్గంలోని ఏడు మండలాలలోని చిన్నా చితకా అధికారపార్టీ లీడర్లు కూడా అదే విధంగా అక్రమ వసూళ్లకు తెగించారు. కావున ఈ విషయంలో మీరు జాగ్రత్త వహించి ఈ మామా అల్లుళ్ల ఆరాచకాలను, అక్రమ వసూళ్లను అరికట్టి ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ లేఖ మీరు రాయడం జరుగుతోందని తెలిపారు. మరి దీనిపై మంత్రి సీతక్క ఎలా స్పందిస్తారన్న దానిపై చర్చకు దారితీస్తోంది.

# కడియం కావ్య స్థానికురాలే

(మొదటి తరువాయి)

నాగరాజు, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్వీ రెడ్డిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.. కడియం కావ్య స్థానికురాలే.. కొత్త మంది నాయకులు అవాస్తవాలు పలుకుతున్నారు.. అధికారాన్ని అడ్డు పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడ్డాడు అని ఆయన చెప్పుకొచ్చారు. రాజకీయాల్లోకి సేవాభావంతో రావాలి తప్ప.. వ్యాపారం చేసేందుకు కాదన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తాం అని చెబుతున్నారు అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇక, దేశంలో దళితులపై దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారతీయ జనతా పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి.. బీజేపీ నేతలు రామున్ని అడ్డు పెట్టుకుని రాజకీయం చేస్తున్నారు.. కడియం

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు /పరకాల:**
పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మంగలపల్లి రాజయ్య, కుమారస్వామి, నగేష్, రమేష్ తదితులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసుదన్ రెడ్డి, నాయకులు ఆముదాలపల్లి అశోక్, పల్లెబోయిన రాజు, ఆలేటి రవీందర్, బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ



**తరంగాలు / కురవి**
కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి గురువారం అకస్మికంగా తనఖీ చేశారు. రిజిస్టర్ లను,వాటిల్లో ఉన్న సౌకర్యంగా పరిశీలించారు. నార్మల్ డెలివరీలను చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంబరీష, మంగమ్మ, డాక్టర్ వీరాజిత పాల్గొన్నారు

## దేవరుప్పుల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి



**తరంగాలు/పాలకుర్తి**
దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగంగా ముందుగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల వివరాలతో పాటు పెండింగ్ కేసులు, స్టేషన్ పనితీరును పోలీస్ కమిషనర్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పాలకుర్తి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి , ఎస్. ఐ చెన్న కేశవులును అడిగి తెలుసుకున్నారు.

## గురువారం మహా పట్టాభిషేకం



**తరంగాలు /భద్రాద్రి //**
మహోత్సవంలో పాల్గొనడానికి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా సారపాకలోని బీపీఎల్ పాఠశాలకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ సి పి రాధాకృష్ణన్ కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి రోహిత్ రాజ్, ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్.



# నేడే బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్

**-రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో ర్యాలీ**
**-బీజేపీ నేతల పిలుపు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ ను పురస్కరించుకుని నేడు ఖమ్మం పట్టణానికి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీకి అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోడీ జీని మూడో సారి ప్రధానిగా చేయాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రజల ఆకాంక్షకు తగినట్లు ర్యాలీ కోసం భారీ ఏర్పాటుచేసినట్టు పార్టీ అభ్యర్థి వినోద్ రావు ఖమ్మంలో తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఉదయం నామినేషన్ ప్రక్రియ ఉంటుందని, సాయంత్రం 2.30 నుంచి జరిగే ర్యాలీలో పాల్గొందుకు రాజ్ నాథ్ ప్రత్యేక ఛాపర్ లో ఖమ్మం వస్తున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర ప్రారంభమయ్యే ర్యాలీ టూ టౌన్ పోలీస్ స్టేషన్, జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని చెప్పారు. ఇందుకోసం రెండు వేల మందితో కళాబృందాలు పాల్గొంటాయని చెప్పారు. జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ లలో రాజ్ నాథ్ సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు. రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో-ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షులు రంగా కిరణ్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిన్నటి వరకూ తన పర్యటనలు పూర్తయ్యాయని, ప్రజలు బీజేపీకి విస్పష్టంగా నీరాజనం పలుకుతున్నారని వినోద్ రావు చెప్పారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ మాత్రమే అధినేతగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఆయన ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెరిగిన దేశ ప్రతిష్ట, అయిదు వందల సంవత్సరాలనుండి పరిష్కారం కానీ అయోధ్య రామమందిరం నిర్మాణం, ఇతర అన్ని విషయాలను ప్రజలందరూ పరిగణనలోకి తీసుకుని ఒక నిచ్చితాభిప్రాయానికి వచ్చారని అయన తెలిపారు. దేశం రామ రాజ్యంగా ఉండాలన్న , అభివృద్ధిలో ఇంకా ముందుకు సాగాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ సారధ్యంలోని బీజేపీ కి ఓటు వేయాలని ఖమ్మం ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు.ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చెప్పారు. విద్యావంతుడు, స్వచ్ఛమైన చరిత్ర గలిగిన వినోద్ రావు ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిందని అన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ కు ఓటువేస్తే వృధా అవుతుందని చెప్పారు. పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే, ఇచ్చిన హామీలు తప్పి ప్రజలను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందని అయన అన్నారు.పట్టణ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, వీరెల్లి లక్ష్మయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, బోళ్ల బిక్షపతి పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ లో కుళ్లిపోయిన గుడ్లు



**-చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్**



**తరంగాలు /పరకాల:**
హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో పిల్లలకు బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల్లో సరఫరా చేసే గుడ్లు కుళ్ళిపోయి దుర్వాసన వస్తున్నాయని అధికారులు పర్యావేక్షణ లేకపోవడం వల్లే ఇలా జరుగుతుందని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లను సందర్శించడం జరిగింది. పౌష్టికారం కోసం అందిస్తున్న గుడ్లు, కుళ్లిపోయాయని, ఆరోగ్యంగా ఉండాలని, పౌష్టికాహారం అందిస్తున్నామని ప్రభుత్వం చెప్పుంటే దుర్వాసన కూలిపోయిన గుడ్లు తిని ఏ రకంగా ఆరోగ్యంగా ఉంటారని ఇవి తినడం వల్ల అనారోగ్యాలను బారిన పడుతున్నారని, పట్టణంలోనే ఇలాంటి సమస్య వస్తుంటే గ్రామాలలో పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదని, అధికారుల పర్యవేక్షణ కరువైందని, కుళ్లి పోయిన గుడ్లు సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు

# ఈవీఎంల రవాణాకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి


**-జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి విపి గౌతమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
లోకసభ సాధారణ ఎన్నికలకు ఇవిఎం ల రవాణాకు పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇవిఎం ల రవాణా, స్ట్రాంగ్ రూం ల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నూతన కలెక్టరేట్ లోని ఇవిఎం ల గిడ్డంగి నుండి, సెగ్మెంట్ల వారిగా కేటాయించిన ఇవిఎంలను ఆయా సెగ్మెంట్లలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లకు రవాణా చేయాలన్నారు. రవాణాకు 15 ఆర్టీసీ డిజిటి వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. రవాణాలో జాగ్రత్తలు పాటించాలని, కలెక్టరేట్ గోడౌన్ లో లోడ్ పిదప, వాహనం గమ్యస్థానంలో ఆగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల్లో ఇవిఎంల లోడింగ్ కు కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్లకు ఖమ్మం గ్రామీణ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, వైరా సెగ్మెంట్ కి వైరా లోని సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మధిర సెగ్మెంట్ కి మధిర పాలిటెక్నిక్ కళాశాల, సత్తుపల్లి సెగ్మెంట్ కి సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లలో ఇవిఎం గోడౌన్ స్ట్రాంగ్ రూంల ఏర్పాటు జరుగుతున్నట్లు, ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే 12 న సెగ్మెంట్లలో ఏర్పాటుచేయు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది కొరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో వినియోగించే బస్సు డ్రైవర్ లకు ఓటు వినియోగానికి ఫారం-12 డి లు ఇచ్చి, పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా వడగాల్పులపై అవగాహనకు బస్సుల్లో పోస్టర్లు ప్రదర్శించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎంవిఐలు వరప్రసాద్, వెంకట రమణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

**తరంగాలు /పరకాల:**
బుధవారం రోజున పరకాల శాసన సభ సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో 22వ తేదీన జరగబోయే నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం గురించి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుండాల క్రాంతికుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల శాసన సభ్యులు బూత్ కమిటీల నిర్మాణం మరియు మండల కమిటీల నిర్మాణం బలోపేతం చేయడానికి చర్చించడం జరిగింది. మరియు 22వ తేదీన మహదేవ్ కన్వెన్షన్ హాల్ పరకాలలో జరిగే నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ సమావేశం ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. అలాగే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డా”కడియం కావ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్క కిరణ్. అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రవణ్. పరకాల మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు దొమ్మాటీ



కృష్ణకాంత్. పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్. ఆత్మకూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి మహిపాల్ రెడ్డి. గీసుగొండ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల రుద్ర ప్రసాద్. నడికూడ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార్. దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్. డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుపాకి సంతోష్. సంపత్. జిల్లా నాయకులు అల్లం శ్రీరామ్ కుమార్. పరకాల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రాంప్రసాద్. శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించింది కాంగ్రెస్ పార్టీ

**-నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**



**తరంగాలు-హైదరాబాద్,**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల నియోజవర్గంలోని యువకులతో నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి సమావేశం అయ్యారు. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. యుద్ధం గెలిచెందుకు యువతకు ఆయుధమవుతా.. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి.. ప్రత్యర్థి పార్టీ వైఫల్యాలు ఎండగట్టాలని యువతకు ఆయన దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలి.. యువకులు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే అరవింద్ కు డిపాజిట్ కూడా రాదనీ జోస్యం చెప్పారు. నిజామాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.. నిజామాబాద్ పార్లమెంట్ స్థానం గెలిస్తే దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుంది అని జీవన్ రెడ్డి తెలిపారు. ఇక, ధర్మపురి అరవింద్ పై గెలిచి, కాంగ్రెస్ పరువు నిలబెట్టబోయేది జీవన్ రెడ్డి అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో సైతం కేసీఆర్ కు వ్యతిరేకంగా కరీంనగర్ పార్లమెంట్ కు పోటీ చేశానని గుర్తు చేశారు. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగుర వేసి శాశ్వత గుర్తింపు కావాలి.. దేశం కోసం ప్రాణాలు అర్పించింది కాంగ్రెస్ పార్టీ.. పాలనలో ప్రజాభిప్రాయానికి గౌరవం ఇచ్చిన శ్రీరామ చంద్రమూర్తి ఆదర్శమూర్తి.. స్వార్థం కోసం, రాజకీయాల కోసం దేవుడి పేరు ఉపయోగించుకుంటున్నారు.. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.. యువత ఆ దిశగా కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి అని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు.

# గురుకులాల్లో విద్యార్థుల మరణాల ను పట్టించుకోని ప్రభుత్వం.

**-సూర్యాపేట భువనగిరి గురుకులలో జరిగిన మరణాల పై ప్రభుత్వం పై ఘటైనా విమర్శలు చేసిన టీ, ఎస్, ఎస్, ఏ,వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం .**
**-మహేష్ కు నాయ్యం జరగాలి.**

**తరంగాలు //ఖమ్మం టౌన్ //**
ఇటీవల భువనగిరి గురుకులాల్లో కల్తీ అన్నం తిని విద్యార్థులు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు అందులో ఒక మహేష్ అనే విద్యార్థి చనిపోవడం చాలాబాధాకరం కానీ ప్రభుత్వం గురుకులాల్లో జరిగే ఘటనలా పట్టల సరిగ్గా స్పందించి సరైన చర్యలు తీసుకోపోవటం చాలా దారుణం ఇప్పటికైనా ప్రభుత్వం



దృష్టి పెట్టి సంక్షేమ నికి మంత్రి నికి మంత్రి ని కేటంచాలని పలు మార్లు ప్రభుత్వం న్ని డిమాండ్ చేసిన ప్రభుత్వం నికి సంక్షేమ శాఖ మీద కనికరం లేకపోవటం దళితుల పట్ల ముఖ్యమంత్రి కి ఏమి పట్టనట్లే ఉంటున్నారు కావున విద్యార్థుల కు రావలిసిన డైట్ బకాయిలు వెంటనే మంజూరు చేసి సంక్షేమ శాఖ ను విద్యార్థుల ఎస్సీ బిసి ఎస్టీ సంక్షేమ హాస్టల్లో కూడా మౌలిక వసతులు సరిగ్గా లేవు వీటి పై కూడా ప్రభుత్వం చర్యలు చెప్పట్టాలి, విద్యార్థుల మరణాలను ఆపాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వం న్ని హెచ్చరించారు. చనిపోయిన విద్యార్థి కి ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని వారు కోరారు దిని పై రాబోయే రోజులలో యాత్ర ఉంటుంది అని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం అన్నారు.

# కెసీఆర్ వ్యాఖ్యలు దిగజారుడుతనానికి నిదర్శనం

**-ఖబర్దార్ బీజెపి, బీఆర్ఎస్ నాయకుల్లారా**
**-తక్షణమే మా పార్టీ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలి**
**-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**



**తరంగాలు //వైరా టౌన్ //**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాటు ఉంటదో ఉండదో అని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. పీకల్లోతూ కుంభకోణాల్లో ఇరుక్కున్న కేసీఆర్ అసహనంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు. పదేపదే బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను అవమానపరుస్తున్నట్లే.. ఖబర్దార్ బీజెపి, బీఆర్ఎస్ నాయకుల్లారా తక్షణమే భేషరతుగా మా పార్టీ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ఏ ఒక్కరోజు కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయలేదని, అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అంబేద్కర్ కు అవమానం జరిగిందని మాట్లాడడం దీగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న దృష్ట్యా ప్రభుత్వ ఆధ్వర్యంలో మహా నాయకుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించలేక పోయిందన్నారు.
కేసీఆర్ వ్యాఖ్యలు దిగజారుడుతనానికి నిదర్శనం

# రైతు సమస్యలే అజెండగా ప్రజల్లోకి,ఎంపీ నామ

**హైదరాబాద్ లో కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో కీలక సమీక్ష నిర్వహించారు. ఎంపీ అభ్యర్థులతో పాటు పార్టీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా అభ్యర్థులతో పాటు ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కు కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఎన్నికల్లో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు, అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా బస్సు యాత్ర రూట్మ్యాప్పైన, పార్లమెంట్ ఎన్నికల




ప్రచార సరళిపై , వారితో విస్తృతంగా చర్చించారు.సరికొత్త పందా లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు నామ తెలిపారు. రైతు సమస్యలు అజెండాగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఉదయం పూట పొలం బాట పట్టి ఎండిన పంట పొలాలను పరిశీలించిన తర్వాత రోడ్డు షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. పలు చోట్ల భారీ బహిరంగ సభలకుకూడా ప్లాన్ చేసినట్లు నామ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఖర్చు కోసం అభ్యర్థులకు నియమావళి ప్రకారం రూ.95 లక్షల చెక్కులను అందజేశారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కు చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరాకుల నాగభూషణంజిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యులు, పార్టీ నాయకులు ఆర్జేసీ కృష్ణ, బొమ్మెర రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

**-నేడు మహబూబ్ నగర్‌లో పర్యటన**



**తరంగాలు**-హైదరాబాద్,
నేడు మహబూబ్ నగర్ లో అభ్యర్థి వంశీ నామినేషన్ ర్యాలీ పాల్గొని, కార్నర్ మీటింగ్ లో మాట్లాడనున్నారు. సాయంత్రం మహబూబాబాద్ లో సభ కి సీఎం బయలుదేరనున్నారు. ఇక నేటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఉదయం మహబూబ్ నగర్ లో పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రేపు సాయంత్రం మహబూబాబాద్ లో జరిగే బహిరంగ సభ లో పాల్గొంటారు. 20 న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 20 న సాయంత్రం కర్ణాటక లో ప్రచారంలో పాల్గొని, 21న భువనగిరిలో పార్టీ అభ్యర్థి చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 22న ఉదయం ఆదిలాబాద్ లో నిర్వహించే సభలో పాల్గొంటారు. 23న నాగర్ కర్నూల్ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. 24న ఉదయం జహిరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో సీఎం రేవంత్ పాల్గొననున్నారు.

# బిఆర్ఎస్ కు షాక్... కాంగ్రెస్ లో చేరిన పిఏసీఎస్ చైర్మన్

**-మాజీ సర్పంచ్ లు పలువురు బిఆర్ఎస్ నేతలు**

**తరంగాలు/ నరసింహులపేట**
ఉమ్మడి నర్సింహులపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సంపేట రాము గౌడ్,దాట్ల మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ గున్నేపల్లి మాజీ సర్పంచ్ గండి వెంకటనారాయణ జిల్లా జిల్లా సీనియర్ నాయకులు చిల్ల సహదేవ్, పంజా వెంకన్న బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్



లో చేరారు.డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ తీర్థం పూచ్చుకున్నారు. గురువారం మరిపెడ లో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా పార్టీలో జాయిన్ అయ్యారు.పార్టీ కార్యకర్తలు సమన్వయముతో పనిచేసి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బాలరామ్ నాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంములో కాంగ్రెస్ శ్రేణులు నూకాల నరేష్ రెడ్డి,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామం అభివృద్ధి చేయాలని వినతి



తరంగాలు/కేసముద్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు కు అర్పణపల్లి గ్రామ అభివృద్ధి పై వినతిపత్రం ఇచ్చిన అర్పణపల్లి యూవనేత గంధం భరత్, కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామ నివాస్యులు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు గా నియమితులై మొట్ట మొదట సారిగా తన స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా అర్పణపల్లి గ్రామానికి చెందిన యూవనేత గంధం భరత్ అర్పణపల్లి గ్రామ అభివృద్ధి కి సంబందించిన 10 అంశాల తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గ్రామ అభివృద్ధి కి సానుకాలంగా స్పందించి త్వరలోనే ఎలక్షన్ కోడ్ అయిపోగానే పనులు ప్రారంభం చేద్దామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, చిట్టే కుమార్, చీర వెంకన్న, గంధం సంతోష్, కామగోని సంతోష్ ఎలుపుగొండ మధుకర్,సాయిబాబు, కుమారస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### -మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్



తరంగాలు /నర్సింహులపేట

మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గురువారం.జినుకల రమేష్ మాట్లాడుతూ..

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీచేస్తున్న అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించడానికి నేడు జరగబోయే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు లింగారెడ్డి, సోమిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేరి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఏరా నాగి రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ రఫీ, అలువాల శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, వెన్నం రవీందర్ రెడ్డి, మంచినీళ్ల రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ, ఉప్పలయ్య, మహబూబ్ ఖాన్, చల్ల మధుకర్ రెడ్డి, మల్లయ్య, చిర్ర సతీష్ గౌడ్, పొన్నం శ్రీకాంత్, కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, యాదగిరి,రాజేందర్ నాయక్, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

### -నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ చారిటీ ప్రోగ్రాం




తరంగాలు/కేసముద్రం/

నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ -ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థలు, కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణి, ప్రేరణ సదస్సు. కేసముద్రం విలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్-మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా, పాలిటెక్నిక్ పుస్తకాలు, ప్రేరణ, మరియు కెరీర్ గైడెన్స్, ఐఐటీ జెఇఇ ఎక్సమ్ అవగాహనా సదస్సు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన , డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ఎన్.ఎఫ్. హెచ్.సి. ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఇస్లావత్ సుమన్, అధ్యర్యంలో మిషన్ విద్య విజ్ఞాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సుమన్ మాట్లాడుతూ విద్య మరియు జీవితంలో పెట్టుకోవల్సిన టార్గెట్స్ పైన శ్రద్ధ చూపడం విద్యార్థుల యుక్త వయస్సులో చాలా ముఖ్యం అని, ఒక నిర్ధిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసినప్పుడే జీవితాన్ని అందంగా, ఆదర్శంగా మలుచుకోవచ్చు. ఉపాధ్యాయుల మరియు తల్లితండ్రుల మాటలు విద్యార్థులు తప్పకుండ విని, పాటించాలి. గమ్యాన్ని చేరుకోనే ప్రయత్నంలో ఎన్నో అవంతరాలు వస్తుంటాయి, అయినప్పటికి వాటిని ఎదుర్కున్నప్పుడే అవి అనుభావాలుగా మారి జీవితంలో గొప్ప విజయాలు సాధించడానికి విలవుతుందని తెలిపారు. అలాగే ఐఐటీ జెఇఇ, జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ పరీక్షల అవగాహన కల్పించారు. తమ ఫౌండేషన్ విద్యార్థులకు ఎప్పుడు చేయూతగ ఉంటుంది.ఎప్పుడు ఏలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ నెంబర్ 78927 82387 కి సంప్రదించవచ్చు అని తెలి పారు. నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మరియు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థల ఫౌండేషన్ ముఖ్య సభ్యులు అయిన డాక్టర్ అశోక్ పరికిపండ్ల మరియు ముడావత్ మోహన్ వారు, తమ స్కూల్ మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా విడతల వారీగా ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారని ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్, సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి సూచన మేరకు ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, అలాగే ప్రోగ్రాం కి వచ్చిన ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన గైడెన్స్ తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఇస్లావత్ సుమన్, డాక్టర్ అశోక్ పరికిపండ్ల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో గెలిస్తేనే కిక్కు

### -ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



తరంగాలు/నల్గొండ,

ఎక్కడో గెలిస్తే కిక్కు ఏముందని.. భువనగిరిలో గెలిస్తేనే కిక్కు అని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మునుగొడులో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలేరు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం, నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను బీఆర్ఎస్ పదేళ్ళు పాలించి అప్పుల రాష్ట్రంగా చేశారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయమన్నారు. కేసీఆర్ కాళ్ళ దగ్గర తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వాళ్ళా తమ గురించి మాట్లాడేది అంటూ విరుచుకుపడ్డారు. పదవుల కోసం కోట్లాడే వాళ్లం కాదన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు కండువాలు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని కాదు తనను చూసి ఓటేశారని చెప్పారు. భువనగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు లేవన్నారు. రేవంత్ రెడ్డి చాలా తెలివిగా వ్యహరించారని.. వాళ్ళ శిష్యుడికి టిక్కెట్ ఇచ్చి నాకు ఇన్‌చార్జ్ ఇచ్చిండు.. కేసీఆర్‌కు మొగుడు అంటే రేవంత్ రెడ్డి అని నేను ఒప్పుకుంటున్నా అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. . ఏడు నియోజకవర్గాల్లో ఎక్కువ మెజార్టీ కోసం ఇదే నా ఛాలెంజ్.. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీ వచ్చిన ఆ నియోజకవర్గానికి వంద కోట్ల నిధులు పక్కా అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మునుగోడు గడ్డ మీద ఏడుగురు ఎమ్మెల్యేలు ఒక వేదిక పైన చూస్తుంటే పండుగ వాతావరణం కనపడుతుందన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అడుగుజాడల్లో తాను నడుస్తానని వెల్లడించారు.

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

### -డిస్టిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి...






తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:

విద్యార్థులు పరీక్షలను సమర్థవంతంగా రాసి మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి, మండల నోడల్ అధికారి ఆర్.సదానందంలు అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి ఆదేశాలకు మేరకు 1వ, తరగతి నుండి 9వ తరగతి వరకు నిర్వహించబడుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్-2 (ఎస్ ఏ -2)పరీక్షల యొక్క నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా గురువారం వర్ధన్నపేట మండలంలోని వివిధ పాఠశాలలను జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి, మండల నోడల్ అధికారి ఆర్.సదానందంతో కలిసే పర్యవేక్షించారు. మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ఇల్లంద గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కేజీబీవీ పాఠశాల, పుష్కోస్ ప్రైవేటు పాఠశాలలను సందర్శించి నిర్వహించబడుతున్నటువంటి తరగతుల వారి పరీక్షలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఒకటి నుంచి 9వ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కలిగే విధంగా విద్యార్థుల పరీక్షలను ఉపయోగించుకొని భవిష్యత్తులో రాయబోయే పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులుగా తయారు చేయుటకు ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి పరీక్షల పట్ల భయం లేకుండా ఆందోళన చెందకుండా ప్రశ్నకు సరిపడినంత జవాబు రాసే విధంగా అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు రాసేటువంటి సమాధానం అంశాలు జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు అర్థమయ్యే విధంగా రాయాలని అన్నారు. ఉపాధ్యాయులు ఏరోజు కా రోజు నిర్వహించబడే విషయ వారి తరగతుల వారి జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు ఫలితాలు వెల్లడించే విధంగా ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. అట్టి ఫలితాల పై అధికారులు సూచించినటువంటి ఆన్లైన్ సబ్మిషన్ పూర్తి చేసే విధంగా 23/04/2024 రోజున విద్యార్థులందరికీ ప్రగతి పత్రాలు అందించే విధంగా ఉపాధ్యాయులను సంసిద్ధులను చేసి సరియైన సమయంలో పూర్తి చేయుటకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఆర్ సదానందం , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదు రమేష్, ఇల్లంద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, కేజీవిబీ ఇల్లంద ఓఎస్ కరుణశ్రీ, పుష్కోస్ పాఠశాల యాజమాన్యం, పాఠశాల ఉపాధ్యాయులు దేవయ్య , మదన్మోహన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణానికి విరాళం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే



తరంగాలు -వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరవ వార్డు తిరుమల కాలనీ లో కొలువై ఉన్న శివ రామా అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కళ్యాణానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రూ.20,000లను విరాళంగా ఆలయ కమిటీ సభ్యుడు నందిమల్ల చంద్రమౌళికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ సీతారాములు ఈ లోకానికి ఆదర్శ దంపతులు వారి కళ్యాణానికి తోడ్పాటు అందించడం మా పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నానని గుడి నిర్మాణానికి ఏ అవసరం ఉన్నా తను సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.ఈ కళ్యాణం లో సీతారామచంద్ర వారి కళ్యాణ కమిటీ సభ్యులు కనకం మహేష్, గోకం బాలరాజు, బోలె మౌని అంజి, బోలె మౌని రమేష్, హెూమ్ గార్డ్ లక్ష్మణ్, అంజి నాయక్, అంజి యాదవ్, గోకం రాఘవేంద్ర, చిన్న రాయుడు, నందిమల్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష మరియు మట్టి నమూనా తీయడం పై రైతుల అవగాహన కార్యక్రమం

**-వ్యవసాయ అధికారి -ఏ ఈ వో రామకృష్ణ**

**తరంగాలు /నరసింహులపేట**

నర్సింహుల పేట మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో భూసార పరీక్ష మరియు మట్టి నమూనా తీయడం పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో మైదం వీరన్న, జంపన్న,రవి రైతులు పాల్గొన్నారు.

**భూసార పరీక్షల ఆవశ్యకత**

భూమి యొక్క సారాన్ని పరీక్షించి తెలుసుకొనే పద్ధతిని భూసార పరీక్ష అంటారు.భూమి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందిస్తూ మొక్క పెరుగుదలకు, దిగుబడిని అందించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నేలలో ఏ పంట వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకొని మంచి దిగుబడులు ఇచ్చే పంటను పండించడానికి అవకాశం ఏర్పడుతుంది. వేసిన పంటకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనపుడు భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందించడమే కాక నేలకు అందించే పోషకాల ఖర్చును బాగా తగ్గించుకోవచ్చు, దీని ద్వారా పంటపై పెట్టే పెట్టుబడి తగటమే కాక మంచి దిగుబడుల వలన మంచి ఆదాయం పొందవచ్చు. పంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందించటం వలన నేల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టడమేకాక భవిష్యత్ తరాలకు పంట పండించడానికి అనుకూలమైన మంచి నేలను అందించగలుగుతాము. నేలలోని కొంత మట్టిని సేకరించి రసాయన పద్ధతుల ద్వారా లేదా ఇతర విశ్లేషణ పద్ధతుల ద్వారా పరీక్షించటం వలన నేలలో మొక్కకు కావాలసిన పోషక పదార్థాలు ఏయే పాళ్ళలో ఉన్నాయో తెలుసుకోవచ్చు. నేలలో ఉన్న నత్రజని, భాస్వరం, పొటాషియం మొదలైన పోషక పదార్థాలను మొక్కలు సేకరించటం వలన భూసారం తగ్గుతూ ఉంటుంది, అందువలన పంటను వేసే ముందే మట్టి నమూనా పరీక్షించటం ద్వారా ఆ నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకొని పంట వేసినప్పుడు తగ్గిన పోషక పదార్థాలను ఎరువుల రూపంలో అందిస్తే సరిపోతుంది.

పైరుకి కావలసిన అన్ని రకాల పోషకాలు కొంత పరిమాణములో నేలలో సహజంగానే ఉంటాయి ఇది తయారై పైర్లకులభ్యం కావడం అనేది నేల భౌతిక రసాయనిక లక్షణాలు సూక్ష్మజీవుల చర్య వాతావరణ





పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది వీటిలో ఎంతో తేడాలు ఉంటే అవకాశం ఉంది. ఇవి ఎంత వరకు లభ్యమౌతునయో వేయదలిచిన పైరుకు ఎంత తక్కువ పడుతుందో నిర్ధారించి ఎరువులు వాడాలి. పోషకాల సమతుల్యత పాటించడానికి రసాయనిక ఎరువులు సక్రమ వినియోగానికి భూసార పరీక్షల ఆవశ్యకత ఎంతైనా ఉంది. రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నెలలో ఏ పంట వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకోవచ్చు. వేసిన పంటకు నెలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనప్పుడు భూసార పరీక్షల ద్వారా తక్కువగా ఉన్న పోషకాలను మాత్రమే నెలకు అందించడం వలన మంచి దిగుబడులు సాధించ డమే కాక నేలకు అందించే పోషకాలు కూడా బాగా తగ్గుతుంది.

**భూసారపరీక్షల్లో వివిధ దశలు:**

- ప్రామాణిక మట్టి నమూనా సేకరణ,
-పరీక్షలు ప్రయోగశాలలో పరీక్షలు
- ఫలితాల ఆధారంగా ఎరువుల సిఫారసులు సమస్యాత్మక నేలలు తగు సూచనలు

**ప్రామాణిక మట్టి నమూనా సేకరణ:**

- మట్టి నమూనా భూమి విస్తీర్ణం బట్టి వాళ్ల ను బట్టి రంగును బట్టి సేకరించాల్సి ఉంటుంది ఒకటి నుండి ఐదు ఎకరాల భూమిని ప్రామాణికంగా తీసుకొని 10 నుండి 15 చోట్ల మట్టి నమూనాలు సేకరించాలి
-పొలంలో త్రిభుజాకారంలో 15 నుండి 20 సెంటీమీటర్ల వరకు తీసి పై నుండి కింది వరకు ఒక ఒక ఒక పక్కగా సేకరించాలి. ఆ విధంగా 10 నుండి 15 చోట్ల నుండి సేకరించిన మట్టిని చతుర్ భాగా పద్ధతిలో ఒక కిలో వచ్చే వరకు చేయాలి.
- మట్టి నమూనాలను సేకరించడం లో మెళుకువలు: చెట్ల కింద, గట్ల పక్కన,కంచెలు దగ్గర, కాలిబాటల్లో నమూనాలు తియ్యకూడదు
- పశువుల ఎరువు,వర్మికంపోస్టిలవయాఉన్న చోట నమూనాలు తియ్యకూడదు. చౌడు భూముల్లో నమూనాలు విడిగా తీయాలి.
- రసాయనిక ఎరువులు వేసిన 45 రోజుల లోపు నమూనాలు తియ్యకూడదు.
- నీరు నిల్వ ఉండే పల్లపు ప్రదేశం లో మట్టిని సేకరించరాదు.
- ఇప్పుడే పల్లపు స్థలంలో మట్టిని సేకరించి రాదు.
- పండ్ల తోటలు వేయవలసిన పొలంలో సుమారు 3 నుండి 5 అడుగుల లోతు వరకు ప్రత్యేకంగా ప్రతి అడుగు 1,2,3 అని గుర్తు పెట్టి పంపాలి.
- నమూనా తీసేటప్పుడు నేలపై ఉన్న ఆకులుఆలమలు, చెత్తాచెదారం,తేసివేయాలి గాని పై మట్టిని తొలగించి రాదు.
- చౌడు భూముల్లో 0 నుండి 15 సెంటీమీటర్లు 15 నుంచి 30 సెంటీమీటర్ల లోతు లో 2 నమూనాలు తీయాలి.
- మెట్ట ఆరుతడి సేద్యంలో పైరు పెరుగుతున్న సమయంలో నమూనా తీయవలసిన అప్పుడు వరుసల మధ్య నుండి నమూనా సేకరించాలి.
- భూసార పరీక్షా కేంద్రం ద్వారా నేల రంగు స్వబావం వంటి భౌతిక లక్షణాలు కాక ఉదజని సూచిక,లవణ పరిమాణం, సేంద్రియ కర్బనం, లభ్యం నిర్ధారిస్తారు. సమస్యాత్మక భూముల్లో సున్నం,జిప్సం వేయాలిసన పరిమాణాన్నినిర్ణయిస్తారు. అవసరానికి అనుగుణంగా కూడా తెలుపుతారు. ఆధునిక వ్యవసాయంలో భూసార పరిరక్షణ దృశ్య తొలకరిలో వేసవి దుక్కులు, నేల స్వభావం, లక్షణాలు కనుగొనేందుకు భూసార పరీక్షల ఆవశ్యకత ఎంతైనా ఉంది. తద్వారా సరైన ఎరువులు యాజమాన్యం పాటించి నాణ్యమైన అధిక దిగుబడిని సాధించేందుకు అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో రైతులు మైదం.వీరయ్య, తోట జంపయ్య ,బొబ్బ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించండి

**-ఎంఈఓ నోముల రంగయ్య ..**

**తరంగాలు/రాయపర్తి**

కొత్తూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులచే రూపొందించబడిన బడిబాట కరపత్రాన్ని గురువారం కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో రాయపర్తి మండల ఎంఈఓ నోముల రంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 4 నుండి 10 సంవత్సరాల వయసు గల పిల్లలను ప్రీ ప్రైమరీ తరగతి నుంచి 5వ తరగతి వరకు కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఒక విద్యార్థి పైన సుమారు 40 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని , తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌళికవసతుల కల్పనకు నిధులను కేటాయించింది మరియు బడి నిర్వహణ బాధ్యతను అప్పగించింది. గత సంవత్సరం మన ఊరు మనబడి పథకం ద్వారా మన బడి లో ఆధునిక వసతులు సమకూర్చడం జరిగిందని తెలియజేశారు. మన పాఠశాలలో అంకితభావం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు అందించే విజ్ఞానం ను




మన పిల్లలు అందిపుచ్చుకోవాలి. అందుకే ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రాథమిక పాఠశాలకు చిన్నారులను పంపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కొత్తూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శేషమ్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి ప్రతి తరగతిలో డిజిటల్ విద్యాబోధనను అందించడం జరుగుతుందని, ప్రభుత్వం గత సంవత్సరం ప్రవేశపెట్టిన రాగి జావ మరియు ఉదయం అల్పాహార పథకాన్ని పిల్లలకి అందించడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామస్తులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రాథమిక , ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సింగరాచారి, మోహన్ రావు ,శ్రీనివాస్ వెంకటేశ్వర్ రావు, స్వాతి, సురేఖ, రమాదేవి, అనురాధ, పూర్ణచందర్ రావు, హనుమంతరావు స్వర్ణలత, సుజాత సబియా భాను, రికార్డ్ అసిస్టెంట్ పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సైతం హవా చూపిస్తున్న భాజపా



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం నియోజకవర్గ రఘునాథపాలెం మండలం వెంకటయపాలెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ



తగరం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు జల్దీ సంజీవ రావు, గుగులోతు సుశీల, తిరుపతి రావు, బోడ సుక్కమ్మ, బానోత్ మాజీ, కొప్పుల గోపీచంద్, బానోత్ చంద్రు, మాలోత్ హుస్సేన్, బానోత్ దూది, మరియు గ్రామానికి చెందిన 200 కుటుంబాలు వినోద్ రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. కార్యక్రమంలో వినోద్ రావు కి వెంకటాయపాలెం స్టేజి నుండి ఎస్సి కాలనీ వరకు డప్పుచప్పుళ్లతో మహిళల ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ తగరం శ్రీనివాస్ మాట్లాడుతూ

ఎస్సి వర్గీకరణ కేవలం నరేంద్రమోది తోనే సాధ్యమని తెలిపారు. అందరం కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ రావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అనంతరం వినోద్ రావు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉండి అవినీతితో కూరుకుపోయిన బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ లకు వచ్చే ఎన్నికల్లో చెంపపెట్టు లాంటి ఫలితాలు ఇవ్వాలని కోరారు. దేశంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోది ప్రభుత్వం అన్నారు. ఈసారి తనకి అవకాశం ఇచ్చి ఎంపీగా గెలిపిస్తే ఖమ్మం జిల్లాను

# సీఎం రేవంత్ కి చెన్నూరు రైతులు లేఖ



**తరంగాలు-హైదరాబాద్,**

హామీల అమలు కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం నుంచి రైతులు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. చెన్నూర్ నియోజకవర్గం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. వినూత్న కార్యక్రమానికి రైతులు శ్రీకారం చుట్టారు. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు., చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామం మొదలుకొని రైతులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయక పోవడంతో రైతులు ఆవేదన చెందారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్ రెడ్డికి పంపారు. రైతులకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలు చేసి తీరాలని కోరారు. గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను అమలు చేసి తీరాలని లేఖలో రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు.వరి ధాన్యానికి ఇస్తానన్న బోనస్ రూ.500, రైతు భరోసా రూ.10వేలకి బదులు రూ.15వేలు ఇవ్వాలి. రైతు కూలీలకు ఇస్తానన్న రూ.12వేలు చెల్లించాలి. రైతు రుణమాఫీ రూ.2 లక్షలు మాఫీ చేయాలి. వీటితోపాటు రైతు బీమా, వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా రూ.25వేలు చెల్లించాలి. అని లేఖలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు రాసి పంపారు. సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డుల ద్వారా రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంతాలో నిరసన తెలిపారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు మద్దతు ప్రకటించారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 297వ రోజు అన్నదానం...




**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మొగిలిచర్ల గ్రామం , గీసుకొండ మండలం , వరంగల్ జిల్లా జిల్లాకు చెందిన పోతరాజు అశోక్ - మౌనిక దంపతుల కుమారుడు పోతరాజు మహిత్ పుట్టిన రోజు సందర్భంగా పోతరాజు అశోక్ - మౌనిక దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 297వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతరాజు అశోక్ - మౌనిక , పోతరాజు మహిత్ , పోతరాజు మనిదీప్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ , తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వాళ్లకు భయం పట్టుకుంది

**తరంగాలు-భువనగిరి**



తెలంగాణ ప్రజల పరిస్తితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు ఉంది అని భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ తో బాలుడు చనిపోయాడు.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమన్నారు. గతంలో భువనగిరిలో గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు.. సీఎం ఏమో తొక్కుత, పిండుతా అంటూ ఆయన ఎన్నికల బిజీలో ఆయన ఉన్నాడు.. మంత్రులు పదేళ్ల అధికార దాహంతో రాష్ట్రం మీద పడ్డారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. బోర్లు ఎండిపోయాయి.. నీళ్లు, కరెంట్ కష్టాలు వచ్చాయని ఆయన ఆరోపించారు. సాగర్, శ్రీశైలం ఎండిపోవడానికి ఏపీలో రాయలసీమ ఎత్తిపోతల పథకం కారణం అన్నారు. నల్గొండ జిల్లాలో కొందరు నేతలు రాజకీయం, సంపాదన అంతా తెలంగాణలో.. భజన మాత్రం జగన్ కు.. మొన్నటి దాకా రేవంత్ ను పొట్టోడు అన్నవాళ్లు ఆయన సంకనే చేరి మంత్రి పదవులు కోరుకుంటున్నారని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు.రేవంత్ రెడ్డి రుణమాఫీకి ఆగస్టు 15 అంటూ జనాలను ఏప్రిల్ ఫూల్ చేస్తున్నారు అని భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయింది..ప్రభుత్వం ఉంటదో ఉడుతుందో అనే కాంగ్రెస్ వాళ్లకు భయం పట్టుకుంది..

# బాబు, జగన్‌లతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

**-కాంగ్రెస్ మాత్రమే ప్రత్యేకహోదా ఇచ్చి తీరుతుంది**
**-మడకశిర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు**
**-హంద్రీనీవాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు**
**-ఎన్నికల ప్రచారంలో షర్మిల విమర్శలు**



**తరంగాలు-అనంతపురం**

వైఎస్ఆర్ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు 90 శాతం పూర్తి అయిందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అధికారంలోకి వస్తే ప్రాజెక్టు పూర్తి చేసి 127 చెరువులకు నీళ్లు ఇస్తామని చెప్పిన వైకాపా.. ఆ హామీని మరిచిందని విమర్శించారు. ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొస్తామన్నారని.. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. లెదర్ పార్కు హామీని సైతం మరిచారని ఆరోపించారు. మడకశిర నియోజకవర్గం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అనంతపురం జిల్లా మడకశిరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. ఏపీకి ప్రత్యేక హోదా సంజీవని లాంటిది. దానితో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. కానీ ఈ విషయంలో భాజపా మోసం చేసింది. కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని భాజపా.. రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. ఏపీ గురించి పట్టించుకోని జగన్ అవసరమా? హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. ఈ హామీని ఏఐసీసీ మేనిఫెస్టోలో కూడా పెట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 2.25 లక్షల ఉద్యోగాల భర్తీపై తొలి సంతకం చేస్తాం. ప్రతి మహిళ పేరు మీద రూ.5 లక్షలతో పక్కా ఇళ్లు నిర్మిస్తాం. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందిస్తాం. పెద్ద కోటలు కట్టుకొని అందులో ఉండే జగన్.. ఎన్నికలు ఉన్నాయని 'సిద్ధం' పేరుతో బయటకు వస్తున్నారు. ఏనాడైనా ప్రజల సమస్యలను ఆయన విన్నారా? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడి పాలనలో ఎక్కడికి పోయిందని షర్మిల నిలదీశారు. ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారని... పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? అని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ కారిడార్ అన్నాడు. ఒక్క పరిశ్రమ రాలేదు. రఘువీరా హయాంలో భూ సేకరణ జరిగింది. భూములు ఉన్నా పరిశ్రమలు రాలేదు. లేదర్ పార్క్ అన్నాడు. మరిచారు. మడక శిర నియోజక వర్గం చుట్టూ రింగ్ రోడ్ అన్నారు...మరిచారు. గత 10 ఏళ్లుగా ఈ నియోజక వర్గాన్ని టిడిపి, వైకాపా మోసం చేసింది.హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. హోదా విషయంలో బీజేపీ మోసం చేసింది. అయినా బీజేపీ తో బాబు, జగన్ పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నారు. పొత్తులు, తొత్తులకు ఓటు వేయడం అవసరమా? బీజేపీకి గులాం గిరీ చేస్తున్నారు. బీజేపీకి బానిసలుగా మారారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని బీజేపీ రాష్ట్రంలో రాజ్యం ఏలుతుంది. బాబుకి ఓటు వేసినా బీజేపీకి వేసినట్లే. జగన్ కి ఓటు వేసినా బీజేపీ ఓటు వేసినట్లే. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బీజేపీ, బాబు, జగన్ లు ఈ రాష్ట్రానికి అవసరమా? హోదా ఇవ్వని, మోసం చేసిన ఈ పార్టీలు మనకు అవసరమా? ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో వస్తే మొదటి సంతకం భారీగా ఉద్యోగాల కల్పన మీదే ఉంటుంది. 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ మీదనే తొలి సంతకం. ప్రతి మహిళ పేరు మీద 5 లక్షలతో పక్కా ఇండ్లు కట్టిస్తం. ఏడాదికి పెద్ద మహిళకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తాం. వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇస్తాం. గత 10 ఏళ్లు బాబు, జగన్ పాలన చూశారు. కాంగ్రెస్ కి అవకాశం ఇవ్వండి. జాఖీ పాలన మళ్ళీ తీసుకువద్దాం. ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారు. పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడు పాలనలో ఎక్కడ పోయింది దర్బార్? మడకశిర ఎమ్మెల్యేగా సుధాకర్ ను గెలిపించాలని, ఎంపీ గా సమద్ షాహిన్ ను గెలిపించాలని కోరుతున్నా' అని వైఎస్ షర్మిల అన్నారు

# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

**-రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు**



**తరంగాలు-సిద్దిపేట,**

జిల్లాలో అవసరమైన ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేయనున్నారు. అయితే ధాన్యం సేకరణకు గన్నీ బ్యాగులు అవసరం ఏటా కనిపిస్తూనే ఉంది. ఇప్పటికే కోతలు మొదలు కాగా ఈ నెలాఖరు, మే నెలలో కేంద్రాల్లోకి ధాన్యం అధికంగా వస్తుంది. అప్పటివరకు గన్నీ బ్యాగులు సరిపడా లేకుంటే ధాన్యం లిఫ్టింగ్‌కు కష్టాలు తప్పేలా లేవు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్ల నుంచి పాత గన్నీ బ్యాగులను సేకరించనున్నారు. ఇవి ఇప్పటికే ఒకసారి ఉపయోగించినవి కావడంతో అందులో దెబ్బతిన్నవి ఉంటాయి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యాన్ని కొంటామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. దీంతో యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో కొన్నాళ్లుగా నెలకొన్న అయోమయం నుంచి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. వారం రోజుల్లో కొనుగోలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా వడ్ల కొనుగోలుపై దృష్టి సారించడంతో గన్నీ బ్యాగులకొరత నెలకొన్నది. జిల్లాలో నాట్లు ఆలస్యంగా వేయడంతో కొనుగోలు కేంద్రాలకు పది రోజుల తర్వాత నుంచే ధాన్యం పెద్దఎత్తున రావడం ప్రారంభమవుతుంది. ప్రభుత్వం ఆగమేఘాల మీద ధాన్యం కొనుగోలు చేయాలని చూస్తున్నా ధాన్యం అధికంగా వస్తే లారీలోకి ఏవిధంగా లోడింగ్ చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేస్తే ఏ కేంద్రాలకు సరిపోయేలా లేవు. ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం అని అధికారులు అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపడతామన్నారు.

## కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు

**-పాల్గొన్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ మరియు సిబ్బంది**



**తరంగాలు-వనపర్తి**

వనపర్తి జిల్లా కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతున్నాయి. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఐదవ రోజు గురువారం పట్టణంలోని ఆర్టీసీ నిర్వహిస్తున్న పెట్రోల్ బంకు దగ్గర అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నివారణ చర్యలకు సంబందించిన గోడ పోస్టర్లు అంటించి కరపత్రాలు పంపిణీ చేశారు. అక్కడ పనిచేసే సిబ్బందికి, ప్రజలకు అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి వాటిని అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది క్లుప్తంగా వివరించారు. అనంతరం అగ్ని ప్రమాద సమయంలో అగ్నిమాపక పరికరాలను ఉపయోగించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ చిన్న నరసింహారెడ్డి, డ్రైవర్ కం. ఆపరేటర్ ఎస్. బాలరాజు, ఫైర్ మెన్ లు బాలకొండ, కే. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ యాత్రలో జనమే జనం

**-భారీగా తరలిచ్చిన ప్రజలు**
**-అడుగడునా జననేతకు నీరాజనాలు**




**తరంగాలు-భీమవరం,**

మేమంతా సిద్ధం బస్సు యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. 17వ రోజు మేమంతా సిద్ధం బస్సుయాత్ర తణుకు, రావులపాలెం, జొన్నాడ, పొట్టిలంక మీదగా కొనసాగింది. సీఎం జగన్‌కు ప్రజల్లో అమితాదరణ లభిస్తోంది. కిలోమీటర్ల కొద్దీ వీరాభిమానులు వెన్నంటి వస్తున్నారు. రోజుల తరబడి, జిల్లాలు దాటి, ఎండా, వాన లెక్క చేయకుండా, వ్యయప్రయాసలను పట్టించుకోకుండా వేలాది కిలోమీటర్ల మేర సీఎం జగన్ వెంట ప్రయాణం చేస్తున్నారు. నిప్పులు చెరుగుతున్న మండుటెండలను లెక్క చేయకుండా వేలాది మంది వేచి చూసి మరీ సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్నారు. రావులపాలెం సెంటర్‌లోనయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జనం ఉప్పెనలా తరలివచ్చి అఖండ స్వాగతం పలికారు. భారీగా జనం పోటెత్తడంతో జాతీయ రహదారి పూర్తిగా కిక్కిరిసిపోయింది. మరోవైపు జననేత తమ ప్రాంతానికి వస్తున్నారని తెలియడం ఆలస్యం.. బస్సుయాత్ర వెళ్లే రహదారికి తమ గ్రామం దూరంగా ఉన్నాసరే అవ్వాతాతలు, అక్కచె÷-లెలెమ్మలు, చిన్నారులు, యువత ప్రతికూల వాతావరణంలోనూ కిలోమీటర్ల కొద్దీ నడిచి వచ్చి జగన్‌కు అఖండ స్వాగతం పలుకుతున్నారు. పసిపిల్లలతో పాటు వచ్చిన తల్లులు, బాలింతలు ఇలా ఒకరేమిటి గంటల తరబడి జగన్‌ను చూసేందుకు నిరీక్షిస్తున్నారు. పగలూ రాత్రి తేడా లేకుండా వీధుల్లోకి పోటెత్తుతున్నారు.

## నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం బూత్ కమిటీ సమ్మేళనం




**తరంగాలు-నాగర్ కర్నూలు**

భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం బూత్ కమిటీ సమ్మేళనం ముఖ్య అతిధులుగా, కామారెడ్డి వెంకట రమణ రెడ్డి, అబయ్ పాటిల్ బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ పాల్గొన్నారు. మరియు ఎంపీ రాములు తల్లోజు ఆచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు బీజేపీ బీజేవైఎం నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు నిర్వహిస్తాం - తుమ్మల



**తరంగాలు-హైదరాబాద్,**

భూసార పరీక్షా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. 25 భూసార పరిక్షా కేంద్రాలను త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. భూసార పరీక్షలతో రైతులకు(ఈజీసప।సబ) ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. మట్టి నమునా ద్వారా నేల స్వభావం తెలుసుకొని అందుకనుగుణంగా పంటలు వేసి అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. వీటిని త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్‌కు మరో షాక్

**- బేతి సుభాష్‌రెడ్డి పార్టీకి రాజీనామా**
**-బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం**



**తరంగాలు-హైదరాబాద్,**

గులాబీ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీని ముఖ్యనేతలు వీడుతున్నారు. ఇప్పటికే చాలామంది నేతలు కారు దిగేశారు. కొందరు కాంగ్రెస్‌లోకి, మరికొందరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఉన్న కొద్దీమంది నేతలు కూడా లోక్‌సభ ఎన్నికలకు ముందు వెళ్లిపోవాలని డిసైడ్ అయిపోయారు. తాజాగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపారాయన. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి రాజీనామా వెనుక కారణాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ విషయంలో పార్టీ హైకమాండ్ ఎవరినీ సంప్రదించకుండానే లక్ష్మారెడ్డికి కేటాయించడమే దీనికి కారణంగా తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత కనీసం నియోజకవర్గాల నేతలను సంప్రదించకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడంపై ఆయన కాసింత ఆగ్రహంగా ఉన్నారు. దీనికితోడు ముఖ్యనేతలంతా కారు దిగిపోవడంతో ఇక ఆ పార్టీ పనైపోయిందని భావించారు. చివరకు రాజీన్నామా ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించారు.బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి. ఉద్యమ కారుడు ఈటెల రాజేందర్‌కు కమలం పార్టీ టికెట్ ఇచ్చిందని, ఆయనను గెలిపించేందుకు నిర్ణయించు న్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. బేతి బాటలోనే మరికొందరు నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వారంలో మరికొందరు నేతలు కారు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**తరంగాలు-రాజాపూర్**

రాజాపూర్ మండల కేంద్రంలో చారుకొండ రాములమ్మ(65) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీట డైరెక్టర్ వనపర్తి దేవేందర్, బాలయ్య, లింగం, గోపాల్, నర్సింహులు, శేఖర్, నర్సింహులు గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులు

# కమిట్‌మెంట్ ఇచ్చిన అవకాశాలు రావడం లేదు..




సినిమా ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఇప్పటికే చాలా సార్లు వార్తలు వచ్చాయి. కొంతమంది నటీమణు తాము ఎదుర్కొన్న క్యాస్టింగ్ కౌచ్ గురించి మీడియా ముందు తెలిపారు. కొంతమంది అవకాశాల కోసం లోబర్చుకుంటారు అని చెప్పి షాక్ ఇచ్చారు. అవకాశాలు ఇప్పిస్తామని చాలా మంది మోసం చేస్తూ ఉంటారు. తాజాగా నటి హిమజ క్యాస్టింగ్ కౌచ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు దక్కవు అని మొదటి నుంచి ఉన్న వాదన.. దీని పై చాలా మంది చాలా కామెంట్స్ చేశారు. తాజాగా హిమజ కూడా దీని పై మాట్లాడింది.. కమిట్మెంట్ అనే పదం ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తూ ఉంటుంది. హిమజ మాట్లాడుతూ.. . కమిట్మెంట్ లో ఇచ్చినా ఇవ్వకపోయినా కూడా అదే పరిస్థితి అంటుంది హిమజ. సీరియల్స్ లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న హిమజ.. ఆతర్వాత బుల్లి తెర పై సందడి చేసింది. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలో చేసింది. బిగ్ బాస్ సీజన్ 3లో పాల్గొంది హిమజ. దాంతో ఈ చిన్నదానికి మంచి క్రేజ్ ఏర్పడింది. ఫ్యాన్స్ కూడా భారీగానే పెరిగిపోయారు ఈ అమ్మడికి.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హిమజ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. తెలుగు అమ్మాయిలు రిజర్వ్‌డ్ గా ఉంటారని అందరూ అనుకుంటారు. అందుకే తెలుగు వాళ్లకు అవకాశాలు రావు అని అంతా అనుకుంటుంటారు. కానీ తెలుగువారు రిజర్వ్ గా ఉండట్లేదని ఇప్పటికే ప్రూవ్ అయింది అని హిమజ తెలిపింది. అలాగే కమిట్‌మెంట్ ఇచ్చిన వాళ్లందరికీ సినిమాల్లో అవకాశాలు రావడం లేదు. అలాగని అవకాశాలు వచ్చిన వారెందుకు కమిట్‌మెంట్ ఇచ్చినట్టు కాదు అని అని చెప్పుకొచ్చింది హిమజ. ఎక్కడి నుంచో వచ్చిన వారికి అవకాశాలు ఇస్తున్నారు.. ఇక్కడ వారికి ఛాన్స్ ఇవ్వడం లేదు అంటే అందరూ అన్ని పాత్రలకు సెట్ అవ్వరు అని తెలిపింది హిమజ. అంతే కాదు కొంతమందికి అవకాశాలు రాకపోవడానికి అత్యాశ కారణం అని తెలిపింది హిమజ. నేను సీరియల్స్ లో హీరోయిన్ గా నటించా.. సక్సెస్ ఫుల్ గా రాణించా.. అయితే మొదటి మూవీలో పని మనిషి క్యారెక్టర్ ఆఫర్ వచ్చిందని అయితే క్యారెక్టర్ ఏదైనా తన ట్యాలెంట్ ను ప్రూవ్ చేసుకోవడానికి మంచి ఛాన్స్ అని భావించా అని తెలిపింది.




# తేజా సజ్జా 'మిరాయ్' గ్లింప్స్ చూస్తే గూస్ బంప్సే..

హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు యంగ్ హీరో తేజ సజ్జా. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో క్రేజ్ సంపాదించుకున్నాడు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ రూపొందించిన ఈ మూవీతో ఇటు సౌత్.. అటు నార్త్ అడియన్స్?ను మెప్పించాడు. ఇక ప్రస్తుతం హనుమాన్ మూవీ సీక్వెల్ కోసం వెయిట్ చేస్తున్నాడు. జై హనుమాన్ టైటిల్?తో రాబోతున్న ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ కంప్లీ కాగా.. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా తేజ తన కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు. ఈసారి మరో హిస్టారికల్ మూవీ చేసేందుకు రెడీ అయినట్లు తెలుస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో తేజా సజ్జా సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుంది. ఈరోజు తేజా సజ్జా కొత్త సినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. హైదరబాద్ లోని రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ టైటిల్ రివీల్ కార్యక్రమం జరిగింది తేజ సజ్జా నటిస్తున్న ఈ కొత్త సినిమాకు మిరాయి అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇందులో తేజ సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నారని గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటుంది. బద్దలయ్యే అగ్నిపర్వతం పైన నిలబడి ఉన్నట్లు టైటిల్ పోస్టర్ చూస్తే తెలుస్తోంది. అశోకుని కాలంలో జరిగిన కళింగ యుద్ధం ఆధారంగా ఈ మూవీని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 18న ఈ సినిమాను తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ, హిందీతోపాటు చైనీస్ భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. "సామ్రాట్ అశోక్..చరిత్రలో మరకగా మిగిలిన అతడి కళింగ యుద్ధం.. ఆ పశ్చాత్తాపం నుంచి వెలుగు చూసిన ఓ దేవ రహస్యం.. అదే మనిషిని దైవం చేసే తొమ్మిది గ్రంథాల అపార జ్ఞానం.. తరాలుగా వాటిని కాపాడుతూ తొమ్మిది యోధుల నియామకం.. అలాంటి జ్ఞానానికి చేరువ అవుతోన్న ఓ గ్రహణం.. ఆ గ్రహణాన్ని కాపాడే ఓ జననం..ఇది తరాలుగా తగ్గని మహారణం" అంటూ బుద్దిస్ మాంక్ చెపిన డైలాగ్ తో తేజ సజ్జా ఎంట్రీ మరింత హైలెట్ అయ్యింది. తాజాగా రిలీజ్ అయిన గ్లింప్స్ చూస్తుంటే.. యుద్ధాలు, యాక్షన్ సీక్వెన్స్ తో మరోసారి హిస్టారికల్ మూవీతో సూపర్ హిట్ అందుకోవడం ఖాయంగా తెలుస్తోంది. ఈ సినిమాలో నటించే నటీనటుల గురించి మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.




# మంచు విష్ణు 'కన్నప్ప'లో స్టార్ నటి.?

మంచు విష్ణు హీరోగా వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' . మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. రీసెంట్‌గా మహాశివరాత్రి కానుకగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ కూడా వదిలారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో విష్ణు జలపాతం నుంచి ఎంట్రీ ఇస్తూ.. బాణంను ఎక్కుపెట్టినట్లు కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. తాజాగా మూవీకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఇప్పటికే మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్‌తో పాటు బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ్ కుమార్ వంటి అగ్ర తారలు భాగమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో అగ్ర నటి ఈ సినిమాలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో సౌత్ ఇండియా స్టార్ నటి కాజల్ అగర్వాల్ నటించనున్నట్లు సమాచారం. కాగా దీనిపై మేకర్స్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఇంతకుముందు విష్ణు, కాజల్ కలిసి మోసగాళ్లు అనే సినిమాలో నటించారు. ఇక కన్నప్ప విషయానికి వస్తే.. ఇటీవల న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం మేలో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది.

# కొడుకు పుట్టాక మార్పు వచ్చిందన్న నిఖిల్

తండ్రి అయిన తర్వాత తనలో ఎంతో మార్పు వచ్చిందని హీరో నిఖిల్ అన్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా.. ఇంట్లో వాళ్లతో సమయం గడపడానికే ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన కుమారుడి కోసం కొన్ని అలవాట్లను మార్చుకున్నట్లు తెలిపారు. 'మా అబ్బాయి పేరు ధీర సిద్దార్థ్. వాడు పుట్టిన దగ్గర నుంచి తన కోసమే సమయాన్ని కేటాయిస్తున్నాను. ఎంతో త్వరగా పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. పిల్లాడి బాధ్యతను పంచుకోవడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. వారానికి ఒక్కసారైనా పార్టీకి వెళ్లడం నాకు అలవాటు. ఇప్పుడు పూర్తిగా వెళ్లడం మానేశాను. తల్లిదండ్రులుగా మారిన తర్వాత కొన్ని అలవాట్లను వదులుకోవాల్సి వస్తుంది. పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలంటే కొన్నిటికి దూరం కావాలి. ఇప్పుడు నేను అన్నిరకాలుగా ఆనందంగా ఉన్నాను. నా జీవితం ఇలా ఉంటుందని 15 ఏళ్ల క్రితమే ఎవరైనా చెబితే ఇన్ని సంవత్సరాలు ఇంత ఒత్తిడికి గురయ్యేవాడిని కాదు' అని చెప్పారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు.





# వామ్మో.. మృణాల్ ఏశాలు మాములుగా లేవు

సీతారామం సినిమాతో తెలుగు ప్రజలకు అభిమాన హీరోయిన్?గా మారింది బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. తొలి సినిమాతోనే సౌత్ ఇండస్ట్రీలో తనకంటూ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. ఇక ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ బిజీగా ఉంటుంది. సీతారామం తర్వాత హాయ్ నాన్న సినిమాతో మరో హిట్ అందుకుంది. ఇక ఇటీవలే ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకులను అలరించింది. ఇక ఇప్పుడు మరో ప్రాజెక్ట్ కోసం వెయిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడిప్పుడే హిందీలో ఈ భామకు ఆఫర్స్ వస్తున్నట్లు సమాచారం. అటు సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే మృణాల్.. ఇటు సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక ఫోటోషూట్, క్రేజీ వీడియోస్ షేర్ చేస్తూ అభిమానులతో టచ్ లో ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫన్నీ వీడియో నెట్టింట వైరలవుతున్నాయి. హీరోయిన్ అంటే అందమే కాదు.. ఫిట్నెస్ పరంగానూ మెయిన్టైన్ చేస్తుండాలి. అందుకే చాలా మంది తారలు జిమ్ వర్కవుట్స్, యోగా చేస్తుంటారు. ఇటీవల తమ జిమ్ వర్కవుట్ వీడియోస్ నెట్టింట షేర్ చేసుకుంటున్నారు హీరోయిన్స్. కానీ మృణాల్ మాత్రం జిమ్ వర్కవుట్ వీడియోను ఫన్నీగా షేర్ చేసింది. వర్కవుట్ చేయాలని చెప్పిన తన జిమ్ ట్రైనర్ ను ఎలా మోసం చేస్తుందో చూపించింది. జిమ్ ట్రైనర్ మృణాల్ ను దగ్గరుండి ట్రైన్ చేస్తున్నాడు. అయితే అతడు చూడని సమయంలో వర్కవుట్స్ ఆపేసి డాన్స్ మూమెంట్స్ చేస్తుంది. అలాగే అతడు చూడగానే కష్టపడి వర్కవుట్ చేస్తున్నట్లు నటిస్తుంది. ఈ ఫన్నీ వీడియోను మృణాల్ తన ఇన్‌స్టాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతుండగా.. ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు నెటిజన్స్. ఇదిలా ఉంటే.. ఇటీవలే ఫ్యామిలీ స్టార్ సినిమాతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. డైరెక్టర్ పరశురామ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ, మృణాల్ జంటగా నటించిన ఈ సినిమా పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. మే 3 నుంచి ఈ సినిమాను అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం. తెలుగుతోపాటు మిగతా భాషల్లోనూ అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఫ్యామిలీ స్టార్ కాకుండా మరో ప్రాజెక్ట్ త్వరలోనే అనౌన్స్ చేయనుంది

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com